# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

- రైతులు ఏ దశలోనూ ఇబ్బందులు పడకూడదు
- నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు
- అధికారులతో ధాన్యం సేకరణపై సన్నాహక సమావేశం

నిజామాబాద్ స్పోర్ట్స్, అక్టోబర్ 13 : ప్రస్తుత వానకాలం సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే విషయంలో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు హెచ్చరించారు. ఏ దశలోనూ ఇబ్బందులు ఏర్పడకుండా సాఫీగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగేలా సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో ఆయా శాఖ ల అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, సీఈవోలు, ఐకేపీ సీసీలతో శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. అధికారులు, సిబ్బంది తప్పిదాలతో ఎక్కడైనా రైతులు ఆందోళనకు దిగితే.. సంబంధిత అధికారులనే బాధ్యులుగా పరిగణించి, కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు నష్టం వాటిల్లకుండా తూకం, తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ధాన్యం సేకరణ ముగిసేంత వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు 'ఏ' గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ.2,203, సాధారణ రకానికి రూ.2,183 మద్దతు ధర అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పని చేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చేలా క్షేత్రస్థాయిలో రైతులను చైతన్యపర్చాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను సమకూర్చుకోవాలని, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా అవసరమైన సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున కొనుగోలు కేంద్రాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులతో ప్రారంభోత్సవాలు చేయించకూడదని, అధికారులే ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ఫ్లెక్సీలలో కూడా ఫొటోలు ఉండకూడదని, కేవలం రైతులకు ఉపయోగపడే సూచనలు మాత్రమే ముద్రించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి మాట్లాడుతూ ధాన్యం సేకరణ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించేందుకు జిల్లాస్థాయిలో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. నాణ్యతా ప్రమాణాలను సాకుగా చేసుకొని రైతులను నష్టపర్చే ప్రయత్నాలను ఎంతమాత్రం ఉపేక్షించబోమన్నారు. సమావేశంలో డీఎస్‌వో చంద్రప్రకాశ్, డీసీవో సింహాచలం, జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్, డీఆర్డీవో చందర్ పాల్గొన్నారు.

# నిజామాబాద్ సీపీగా కల్మేశ్వర్

## ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర ఎన్నికల సంఘం



నిజామాబాద్ క్రైం, అక్టోబర్ 13 : నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌గా కల్మేశ్వర్ శింగెనవార్‌ను నియమిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ కమిషనర్‌గా పని చేసిన వి.సత్యనారాయణను కేంద్ర ఎన్నికల సంఘం ఈ నెల 11వ తేదీన బదిలీ చేసిన విషయం తెలిసిందే. కర్ణాటక రాష్ట్రం, దర్వాడ్ జిల్లాకు చెందిన కల్మేశ్వర్ శింగెనవార్ 2012లో ఐపీఎస్‌గా సెలెక్ట్ అయ్యారు. ఇప్పటి వరకు గ్రేహౌండ్స్‌లో అసిస్టెంట్ కమాండెంట్‌గా పని చేశారు. దీంతో పాటు షాద్‌నగర్ అసిస్టెంట్ సూపరింటెండెంట్‌గా, నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీగా, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా, హైదరాబాద్ సిటీ నార్త్ జోన్ డీసీపీగా విధులు నిర్వర్తించారు. 2021 డిసెంబర్ 26న సైబరాబాద్ క్రైమ్ డీసీపీగా బాధ్యతలు చేపట్టి ఇప్పటి వరకు అక్కడే విధులు నిర్వర్తించారు. సైబరాబాద్ క్రైమ్ బ్రాంచ్‌లో డీసీపీగా ఉన్న కల్మేశ్వర్ శింగెనవార్‌ను నిజామాబాద్ సీపీగా నియమిస్తూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు వెలువరించింది. అయితే సీపీగా నియమితులైన కల్మేశ్వర్ సతీమణి రోహిణీ ప్రియదర్శిని ప్రస్తుతం మెదక్ జిల్లా ఎస్పీగా పని చేస్తున్నారు. ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు నిజామాబాద్ సీపీగా నియామకం అయిన కల్మేశ్వర్ నేడో రేపో పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు.

# కామారెడ్డి ఎస్పీగా సింధూ శర్మ బాధ్యత స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న సింధూశర్మ

కామారెడ్డి, అక్టోబర్ 13 : కామారెడ్డి ఎస్పీగా సింధూశర్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. శాసనసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎలక్షన్ కమిషన్ ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డిని బదిలీ చేసిన విషయం తెలిసిందే. కాగా శుక్రవారం సింధూ శర్మను ఎస్పీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సింధూ శర్మ గతంలో జగిత్యాల ఎస్పీగా పని చేశారు. వరంగల్ జిల్లాలోని మామునూర్ నాల్గో బెటాలియన్ కమాండెంట్‌గా పని చేస్తూ బదిలీల్లో భాగంగా కామారెడ్డి ఎస్పీగా వచ్చారు. సింధూశర్మ 2014 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారిణి.

# డీఎస్సీ ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ దరఖాస్తుకు గడువు పొడిగింపు

ఖలీల్‌వాడి, అక్టోబర్ 13 : బీసీ స్టడీ సర్కిల్ – హైదరాబాద్ ఆధ్వర్యంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన అభ్యర్థులకు డీఎస్సీ ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ గడువును పొడిగించినట్లు డైరెక్టర్ సీహెచ్.వెంకన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోచింగ్‌లో భాగంగా ఆన్‌లైన్ మెటీరియల్, వీడియోలు, టెస్ట్‌లు ఉంటాయని, అర్హులైన అభ్యర్థులు వారి దరఖాస్తులను నిజామాబాద్‌లోని సుభాష్‌నగర్‌లో ఉన్న బీసీ స్టడీ సర్కిల్‌లో అందజేయాలని లేదా www.studycircle.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తును ఈ నెల 18వ తేదీ లోగా చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు విద్యార్హత, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతోపాటు డీఎస్సీ పోస్ట్‌కు దరఖాస్తు చేసుకున్న కాపీ, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో హాజరు కావాలని వివరించారు. మరిన్ని వివరాలకు 08462–241055 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

- రోడ్ల వెంట ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లే టార్గెట్
- రూ. 8.50 లక్షల విలువైన పదిన్నర క్వింటాళ్ల కాపర్ వైరు స్వాధీనం
- పోలీసుల అదుపులో నలుగురు నిందితులు
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ జగన్నాథరెడ్డి



నిందితుల వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ జగన్నాథరెడ్డి

బాన్సువాడ, ఆక్టోబర్ 13 : పంటపొలాలవద్ద , రోడ్ల వెంబడి ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ వైరును దొంగలిస్తున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు డీఎస్పీ జగన్నాథరెడ్డి తెలిపారు. బాన్సువాడ డీఎస్పీ కార్యాలయంలో రూరల్ సీఐ మురళి, సిబ్బందితో కలిసి శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. శుక్రవారం ఉదయం నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్‌రావుపల్లి ఎక్స్ రోడ్డు సమీపంలో ఎస్సై రాజశేఖర్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. అదే సమయంలో సంగారెడ్డి వైపు నుంచి అనుమానాస్పదంగా వస్తున్న వ్యాన్‌ను ఆపడానికి యత్నించగా వారు నాందేడ్ వైపు పారిపోయేందుకు యత్నించారు. దీంతో వ్యాన్‌ను వెంబడించి పట్టుకున్నారు. వ్యాన్‌లో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌కు చెందిన షాబుద్దీన్, షేక్ ఖలీం, మహారాష్ట్రలోని లాథూర్ జిల్లా కాసర్ బాల్‌కుడాకు చెందిన రబ్బానీ ఉస్మాన్ చౌదరి, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం బైలాల్‌పూర్ గ్రామానికి చెందిన ముక్త్యార్ అహ్మద్‌ను అదుపులోకి తీసుకున్నారు. వీరంతా దగ్గరి బంధువులు. వీరు ముఠాగా ఏర్పడి కలిసి సంవత్సర కాలంగా కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, రాచకొండ జిల్లాల్లో ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్‌వైర్ చోరీలకు పాల్పడ్డారు. కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్, పిట్లం, మద్నూర్, భిక్కనూర్‌తో పాటు ఇతర పోలీసు స్టేషన్ల పరిధిలో రహదారులకు దగ్గరగా, ఉండే పొలాల వద్ద ఉండే ట్రాన్స్‌ఫార్మర్లను టార్గెట్‌గా చేసుకొని దొంగతనాలకు పాల్పడ్డారు. ఐదు జిల్లాల్లో దొంగలించిన రాగి వైరును గుర్తు తెలియని వ్యక్తులకు అమ్ముకున్నారు. మిగిలిన 10.50 క్వింటాళ్ల కాపర్ వైరును వ్యాన్‌లో నాందేడ్‌కు తీసుకెళ్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. కాపర్ వైరు విలువ సుమారు రూ.8.50 లక్షల వరకు ఉంటుంది. వీరు ఇప్పటి వరకు 37 కేసుల్లో 62 ట్రాన్స్‌ఫార్మర్లలో రాగి వైరును దొంగిలించారని డీఎస్పీ తెలిపారు. వ్యాన్‌తో పాటు రాగి వైరును స్వాధీనం చేసుకొని, నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

గతంలో సైతం సుమారు 9 క్వింటాళ్ల కాపర్ దొంగలించిన ముఠాను పట్టుకున్నామని వివరించారు. అనతి కాలంలో మరో అంతర్రాష్ట్ర ముఠాను రూరల్ సీఐ మురళి, నిజంసాగర్ ఎస్సై రాజశేఖర్, సీసీఎస్ ఎస్సై ఉస్మాన్, ఏఎస్సై రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్ సురేందర్, సీసీఎస్ కానిస్టేబుళ్లు గణపతి, రాజు, రవి, ఐటీ కోర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, నిజాంసాగర్, పిట్లం సిబ్బంది శ్యాం, సుభాష్, ఎస్‌కే వసి, రాజు, ఓంకార్, శంకర్, హోంగార్డు సంగమేశ్వర్, ఆంజనేయులు, రాజేశ్‌కు ఎస్పీ అభినందిస్తూ క్యాష్ రివార్డు ప్రకటించగా .. వాటిని డీఎస్పీ చేతుల మీదుగా సిబ్బందికి అందజేశారు.


## నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**WANTED**

★టెంపరరీగా 12 రోజులు (అక్టోబర్ 22వ తేది వరకు) పనిచేయుటకు డిగ్రీ స్టూడెంట్స్ కావలెను. సమయం:10AM to 10 PM/1 PM to 10 PM (Daily: 400/500) ఆసక్తి గలవారు. ID ప్రూఫ్, ఫోటో, డిగ్రీ సర్టిఫికేట్‌తో నేరుగా సంప్రదించగలరు. అనఘా షాపింగ్‌మాల్. ఆర్.పి.రోడ్, నిజామాబాద్
NTZ-321178

**CHANGE OF NAME**


★I, PARSA SAROJINI, W/o.PARSA RAJESHWAR, H.No.3-80, Jagiryal, (M) Bheemgal, (D) Nizamabad, Changed my name as **PARSA YAMUNA**
NTZ-318435

**PLOT FOR SALE**

★**హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్,** కొహేడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-320501

**WANTED**

★**హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899.
NT-310350




**PLOT FOR SALE**

★**హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్,** కొహేడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

**CHANGE OF NAME**

★**I, NAREDDY CHANDRAKALA, W/o. MOHAN** REDDY, R/o. 4-58, Posanipet, Ramareddy, Kamareddy, TS, Have changed my name as NAREDDY KALAVATHI, W/o. MOHAN REDDY
NT-320753

**WANTED**

★**Wanted Security Guards & Marketing** Officers M/F at Sangareddy Sal: 25,000/-, Q: Degree, Age: 20 to 30 Yrs, Speak English & Hindi, Ph: 9490463421, 7972992966, 7093456901
NT-317970

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.